# కౌటిల్యుని అర్ధశాస్త్రం

## 1

కౌటిల్యుడు చిన్నప్పటినించే అర్ధాన్నీ, దానివాడుకనూ దాని విలువనూ పాటించాడు. అర్ధశాస్త్రంతోనే పట్టభద్రుడైనాడు. పెరిగిపెద్దౌతుండగానే యింట్లో ఆర్ధికసంక్షోభం చూస్తూ గ్రహిస్తూ, అనుభవిస్తూ వచ్చాడు. అప్పటినించే మనస్సులో తీర్మానాలు చేసుకుంటూ వచ్చి వుండాలి. డాక్టరేట్ తెచ్చుకునే కాలంలోగూడా అర్ధశాస్త్రాన్ని అమలుచేశాడు. డాక్టరేట్ అయితే వచ్చిందిదానీ వుద్యోగం చిన్నదే చేయాల్సి వచ్చింది. పెద్ద వుద్యోగానికీ లక్ష్మీదేవికీ బాంధవ్య మున్నదని తెలిసింది. సెపరేట్‌గా వున్న యిల్లు వెతికితీసుకున్నాడు. అద్దెకట్టాలి, తాను సరిపెట్టుకోవాలీ, యింటికీ వంపాలి. దీన్ని పరిష్కరించాలని చూస్తుండగా ఒకడాక్టరు వచ్చాడు.

మీదేనా యిల్లుసార్! ఒకరూమ్ అద్దెకిస్తారా? ఇంకా నాకు వుద్యోగం లభించలేదు. అందాకా ప్రైవేట్‌ప్రాక్టీస్ చేసుకుందామని యింటికోసం వెతికితే అందలేదు, కనీసం రూమైనా దొరకాలి అన్నాడు.

కూచోండి నిలబడేవున్నారు, ఒక గది చాలదేమో వుట్టి తన్పట్టేషనా? కాఫీతెప్పించి బల్లమీదుంచాడు. యిద్దరూ సేవిస్తున్నారు. రాబడినిబట్టి సర్జరీకి ఒకటి, పరీక్షలకి మరోటి తీసుకోవాలనే ఆలోచనలో వున్నాను,

పరవాలేదు మూడుగదులూ తీసుకోండి, కాని అద్దెకున్నట్టు చెప్పద్దు, నాకొదిలేయాలి బంధువనాలి,

డాక్టరు నవ్వాడు, సరే ఒప్పుదలే, యేమౌతానవాలీ, అని కాఫీకప్పు వుంచేశాడు డాక్టరు.

యెంతవరకు మన పథకం పారుతుందోచూసి, తర్వాత బాంధవ్యం వెల్లడిద్దాము, అన్నాడు కౌటిల్యుడు.

కౌటిల్యుడే ముహూర్తం పెట్టాడు. డాక్టరువృత్తి మొదలెట్టాడు. బల్లకట్టాడు కౌటిల్యుడు, పనివారినీ కూలీలనూ తెచ్చాడు. చిల్లర శ్రీమహాలక్ష్మి అని వారిచ్చేకొద్ది ఫీజుతోనే ఫర్నిచరూ, తెరలూ, పరికరాలూ, ఔషధాలూ కొన్నాడు డాక్టరు.

కౌటిల్యుడు వైద్యుని అవస్థచూశాడు. పరీక్షా, మందులు కలిపి యివ్వటం, కోయటం డ్రెస్ చేయటం బిల్‌రాయటం అన్నీ ఒక్కడే చేస్తున్నాడు.

కౌటిల్యుడునవ్వి అన్నాడు. మీవరస బాగాలేదు డాక్టర్, నేను ఒక కాంపౌండర్ని తెచ్చాను, అతనికి జాబ్ లేదు, కుటుంబం పనికోసం తిరుగుతున్నాడు, డిగ్రీలేకపోతేనేం పనిశ్రద్ధగా చేస్తాడు మీకుతోచిందివ్వండి, తీసుకుంటాడు. డాక్టరు తల్లూపాడు. కొంత తెరిపిన బడ్డాడు, అలాగే మెల్లిగా క్లీనరూ, పనిమనిషీ, నర్సూ కుదిరారు.

మీరు ఇన్‌పేషంట్స్ కోసం మరొకగది వాడుకోండి, నా ఒక్కడికి యింత పెద్దభాగమెందుకూ, ఆ రూమ్‌లో టూ బెడ్స్ అరేంజ్ చేయండి. రాబడి యింకా మెరుగౌతుంది, యేదీ మీకింకా జాబ్ రాలేదు. ఫారిన్ పరీక్షకు అప్ప్లైయరౌదురుగానీ నేనీ సర్టిఫికేట్స్ అయ్యేట్లు చూస్తా, జాబ్‌వస్తే అన్నీ అమ్మేసి పో

వచ్చు, లేదా మరోడాక్టరుకి ప్రాక్టీస్‌కి యిచ్చేయచ్చు, అన్నాడు కౌటిల్యుడు.

తనవారికి వుచితవైద్యం అందిస్తున్నాడు, ఇంటిచుట్టూ పూలతోట లేవదీశాడు. స్పేర్‌టైమ్‌లోవచ్చి చూసే తోటమాలీ, వాడు కొత్తమొక్కలు తెస్తూ వుంటాడు.

తనవారికి చెకప్, ఫ్రీ ప్రిస్క్రిప్షన్ లభిస్తున్నాయని మందులు కొనటానికి వూళ్లోకి పరుగెత్తుతున్నారని చూశాడు. ప్రహరికి లోపలివైపున చిన్న మెడికల్‌హాల్ డాక్టరుచేత వోపెన్ చేయించాడు. గోడ పగలగొట్టి వాకిలి తలుపులు పెట్టించాడు, అందమైన అమ్మాయిని ఫార్మసీ చదువుకున్నమ్మాయిని పెట్టాడుశైవా మెడికల్‌హాల్‌లో

ఒకమ్మాయి హెల్త్ సర్టిఫికేట్‌కోసం వచ్చింది, కౌటిల్యుడు విజిటర్స్‌రూమ్‌లో కూచునివున్నాడు. డాక్టరు ఒకపేషంట్‌ని చూడటానికి కార్లో వెళ్లాడు. పేషంట్ బంధువు తెచ్చాడు.

కూచో హెల్త్ సర్టిఫికేట్ దేనికి? అనడిగాడు కౌటిల్యుడు.

అన్నిటికీ అడుగు తారండీ మీకు తెలియదేమో, ఇదీ అదీ అనిలేదు, ఈ రోజుల్లో పనిమనిషిగా కుదరాలన్నా, వంటమనిషిగా కుదరాలన్నా వోబస్తాడు సర్టిఫికేట్లు ప్రొడ్యూస్ చేయాలి. యేవూల్లో పుట్టింది గ్రామమునసబు, భూమి వున్నదా ఐవేజుయెంతా కరణాల తరవాత పావెర్టీ సర్టిఫికేట్, తాసిల్దార్ డిగ్రీ, సర్వీస్, డి యి ఒ, హెల్తుసర్టిఫికేట్ డాక్టర్, యిదివరలో చేసినజాబ్స్, అనుభవం, కాండక్ట్ సర్టిఫికేట్. అని నవ్వుతున్నది. కౌటిల్యుడూ నవ్వాడు. అలా ఆ అమ్మాయిని చూస్తుండగా.

ఈడాక్టరూ పరీక్షరానీ వచ్చాడు. విదేశం వెళ్తాడేమో, ఈప్రాక్టీస్ నిలిచిపోతే లాభంలేదు. మళ్లీడాక్టర్ని పట్టాలి, అనే ఆలోచన వచ్చింది.

మెడిసన్ చదివావా? అన్నాడు నవ్వుతూ.

లేదు సామీ! చదవాలనే వున్నదిగానీ, అడుగులోహంస పాదు వచ్చింది. హాస్టల్లో సీటు రాలేదు. మాదిపల్లెటూరు. నడచుకుంటూవెళ్ళి చదవాలి. ఇంటిదగ్గర దాసీదాన్నె ఇండు మించు అన్నది చిరాగ్గా.

సర్టిఫికేట్ యిప్పిస్తాగాని. అంటున్నాడు కొటిల్యుడు

ఇప్పిస్తానంటారేం? మీరివ్వరా? ఆశ్చర్యంగా చూసింది.

నేను డాక్టర్నిగాను, నాబంధువు డాక్టరు. వూళ్లోకెళ్లాడు యేం వెవౌతాడు మీకు? అన్నదాదుర్దాగా

అది నా కనవసరం,

సరే నాకెందుకు సర్టిఫికేట్‌కి యెంతివ్వాలి? అదన్నా చెప్తారాలేదా? నేనివ్వగలనోలేదో చూసుకోవాలి అన్నది. హాండ్ బాగ్ పూడదీయ బోతున్నది,

ఉండూ ఒకటే తొందర, అని వారించాడు,

తొందరగాదూ, కొంతమంది యెక్కువడుగుతారు, కొంత మంది దయతో యివ్వలేదని వూహించి తక్కువ తీసుకుంటారు. మొత్తానికి సర్టిఫికేట్ లాగాలి, నేనెక్కువ టెస్టు చేయించుకోను. నన్ను చూసేయివ్వాలి. ఆరోగ్యంగా లేనూ? అన్నది.

వున్నావనుకుందాము. మెడిసిన్‌కి అప్లైచేశావా?

ఆ మొక్కై పోయింది. అన్నది నిర్విచారంగా

టెస్టు చేయకుండా యిస్తే అది దొంగసర్టిఫికేట్టు కాదూ?

యెలా అవుతుందీ, తక్కువయేళ్లున్నాయనటం లేదు. జబ్బు లేకుండానే జబ్బుగా వున్నానని సర్టిఫై చేయమనటం లేదు, ఆరోగ్యంగా వున్నాను, పెర్టు సర్టిఫికేట్టు యివ్వమంటే, యేదో వితండవాదం లేవదీశారే, పోతా, మీరు డాక్టరు కాదంటిరి. మీరివ్వరు, యిప్పించరు కూడానేమో ఇంకొకర్ని చూసుకుంటా అని లేచింది.

కూచో పోవోకు, ఉచితంగా యిప్పిస్తా సర్టిఫికేట్టు నీకు మెడిసిన్‌లో సీటురావాలేగాని, వాహనంగూడా సప్లైచేస్తా. అని ఆశపెట్టాడు కౌటిల్యుడు.

కూచున్నది, ఐసీ, యెందుకు రాదు? ఎంట్రెన్సు టెస్ట్ వ్రాశాను. నాది బై పీసీ. గ్రూపులో తొంభైయెనిమిది శాతం కొట్టాను. అన్నది గర్వంగా.

కౌటిల్యుని కళ్లు తళుక్కున మెరిశాయి. చౌకగా ఒకలేడీ డాక్టరు చేతులో వుంటుంది. అనుకున్నాడు.

## 2

డాక్టరు వీలున్నప్పుడల్లా రొదపెట్టాడు.

ఒక్కొకరూ మే ఆక్రమించమని మొహమాట పెడ్తున్నారు సార్, కాని అద్దె నిర్ధారించటంలేదు, యేళ్ళు గడిచి పోతు న్నాయి. అద్దెలూ పెరుగుతున్నాయి. ఇవాళ నిర్ధారించా ల్సిందే. అన్నాడు.

మా వాళ్లందరికీ వైద్యం అందుతున్నది. బిల్లుచేయవు. నేను మాత్రం దబాయించద్దా అన్ను.

డాక్టర్ నవ్వాడు, మరెలాసార్ నావల్లగాదు పొమ్మనేదా?

అక్కర్లేదు, ఆయాని పెట్టుకో రాత్రీపగలూ వుంటుందిట. ఇన్‌పేషంట్సుగా ఫిమేల్సు వుంటున్నారు, మంచిదిగదూ? మాబంధువు విడో, ఆయాగా సర్వీసున్నది. ఆమెని ఎంగేజ్ చేయిచ్చు, యింకోఅమ్మాయి నర్సుట్రయినింగ్ పూర్తిచేసింది, జాబ్‌కోసం చూస్తున్నది, వారికి జీతమియ్యచ్చు,

ఇస్తాననుకోండి సార్ ఇదేదో కథల్లేవున్నది. ఎడారివర్త కుడు ఒంటె కథలాగా అవుతుందేమో. మీదయవల్లా వలుకుబడి వల్లా నాకువూపిరాడని ప్రాక్టీస్ లంకించుకున్నది, అని నవ్వాడు డాక్టర్.

పరవాలేదు ఈ యింటామె ప్లాట్‌కొనుక్కున్నదట డబ్బు చెల్లించాలంటే యీ యిల్లు అమ్మాల్సిందే అన్నది. నేను కొనే శాను, బాంక్‌వారు అప్పుయిచ్చారు, యల్లైసీవారు లోనస్ యిచ్చారు, చిన్నప్లాట్ అమ్మకానికివస్తే కొన్నాను. ఇల్లు కట్టిస్తా నువ్వీయిల్లుకొనుక్కని అంచెల పద్ధతిమీద చెల్లించచ్చు లేని విదేశంలో జాబ్ వచ్చిందనుకో, నేనే యీయిల్లు మళ్లా కొంటా, నువ్వు హెల్త్ సర్టిఫికేట్ యిచ్చిన అమ్మాయి చదువు కాగానే యీయింట్లో ప్రాక్టీస్ అందుకుంటుంది. నీవప్పగించి వెళ్లి పోవచ్చు, ఆమెవెతుక్కోక్కర్లేదు.

బావుందిసార్, థాంక్స్

3

హెల్త్ సర్టిఫికేట్ కోసంవచ్చిన సుమిత్ర మెడిసిన్‌లో హౌస్‌సర్జన్ చేసి, సీనియర్ హౌస్ సర్జన్ పూర్తిచేసి యం. డీ. కి చదువుతున్నది. కౌటిల్యుని యింట్లో స్పేర్‌టైమ్‌లో పార్ట్ టైమ్ ప్రాక్టీస్ చేస్తున్నది. కౌటిల్యుని తరహా నచ్చలేదు. ఆయన యింగితం తెలిసి పోయింది. తిరగబడి లడాయివేసు కున్నది.

మీరెప్పుడు ఇకానమీ చూస్తారు. నాకు చెడ్డపేరు రాదూ. మీరు పెళ్లాడాల్సిందే. యేవిధంగా నైనాసరే, అన్నది.

పూరికే ఆవేశ పడకు, సరిగా అర్థంచేసుకో, నువ్వడిగే శాస్త్రీయ వెడ్డింగ్‌వల్లవచ్చే ఆపదలకూ, ప్రతిబంధకాలకూ సిద్ధమేనా? నేను దగా యెక్కడ నేస్తున్నానూ? కుటిలత్వమేదీ? నేను నిష్కపటిని, సీధామనిషిని, ఆకొత్తయిల్లు నీపేర పెట్టానా లేదా? అన్నాడు సౌమ్యంగా.

మీరు నేర్పుగా నోరు నొక్కేస్తారు. అందుకే కౌటిల్యుడని పేరు. ఆయిల్లు నాపేరపెడితే నాకేమిటి లాభించింది? చౌకగా వాచ్‌మన్ని పెట్టారు, వాడు దొంగలతో షరీకై, గొట్టాలూ మీటరూ, అన్నీ, పోయేట్టు, కుంభకర్ణునిలాగా నిద్ర తీశాడు వాడి ఫామిలీకి నేను వుచితవైద్యం, హాస్పటల్లో ఎడ్మిషన్లూ చూడాల్సి వచ్చింది. వాడు చౌకగా కుదిరినట్లు తోచదు, అని అరిచి ఆయాస పడింది.

అదినిజమే ననుకో వాడిని డిస్మిస్ చేశానాలేదా? గొట్టాలు మీటరూ పట్టుకున్నానాలేదా? ఒడి దుడుకులంటరికీ

సమానమే, శాశ్వతమైన సౌఖ్యం బ్రిహ్మపద మొక్కటే అని వీపు మీద రాచాడు కౌటిల్యుడు, విసిరికొట్టింది సుమిత్రి.

అన్నీ అబద్ధాలు, కంట్రాక్టరు మోసం చేస్తున్నాడని చూపితే యేమిటి లాభించింది? దేనికి చూపినట్టూ? అని నిగ్గ దీసింది.

గబుక్కున తీసేస్తే కూలీలెక్కడందుతారూ? నిదానంగా తీశానా లేదా? ఈ లోపల కూలీరేటు పెరిగిపోయింది, డబ్బు సరిపెట్టద్దూ? నువ్వు చూపించిన తప్పులన్నీ దిద్దించానాలేదా? నిర్లక్ష్యం చేశానా? నీమాటకు విలువ కట్టానా లేదా?

అదేం విలువ కట్టడం? ఆ సర్వెంట్స్‌మీద నేరాలు మోపినకొద్దీ, వారికి నాచేత వైద్యంచేయించి, యింకా లాభాలు చూపించారు సర్వెంట్ క్వార్టర్స్ కట్టించారు, లైట్లు వేయించారు. వాళ్ళు కిరోసిన్ దీపంతో కాలక్షేపం చేయలేదా? అపని ఆమెకి ట్యూమరున్నదని బ్లీడింగ్ అవుతున్నదని, నిరపాయకరంగా వుచితంగా శస్త్ర చికిత్స చేయిండారు, వనిదొంగలకి ఫ్రీ మెడికల్ హెల్పు కావాలి. అని ఖంకెలు వేసింది.

కాసేపు అరవనిచ్చి, ఆ రక్తపోటు తగ్గనిచ్చి, శాంత పడేందుకు ముద్దు చేశాడు.

యేదో పాపం పేదవాళ్ళు, నీమంచెక్కడికి పోతుంది? నేను ఆర్థిక సలహాదారుగా రోమ్‌నగరం వెళ్ళాలి. నేనువచ్చేదాకా అధికారమంతానీదే, యెవరిని డిస్మిస్‌చేసినా అడ్డెవారుండరు. నేను ఇకానమీ చూస్తానన్నీగదా అంటున్నావు, నువ్వు పుష్కలంగా జీతాలిచ్చి పెట్టుకో, మానేజ్‌చేసుకో, అన్నాడు కౌటిల్యుడు

సుమిత్రి నోరు తెరచి వుండిపోయింది.

4

కౌటిల్యుడు స్వదేశం వచ్చి యింట్లోకి నడిచేవాడికి మూడోయేడు వచ్చిన పిల్లాడు వచ్చీరాని మాటలతో ఆహ్వానించాడు. ఈమాటు కౌటిల్యుడు నోరుదెరిచి నిలబడి పోయాడు, రెండుమూడు రోజులుగడిపి మళ్లాసఖ్యత యేర్పడ్డాక సుమిత్ర నడిగాడు.

కనద్దనీ సలహాయిచ్చి వెళ్లినే సుమిత్రా? నువ్వుడాక్టరువు, నీప్రొఫెసరు గైనకాలజిస్టుని కన్సల్ట్ చేయమన్నాను.

భోజనంపెడుతూ తీయగా నవ్వుతూ అన్నది.

నేనేం చేయనండీ? పిల్సు మింగమన్నది ప్రొఫెసరు మింగాను ఆపరేషన్ కానీమన్నది అదీకానిచ్చాను. తనకు పుట్టాలనున్నదని చెపుతూ పుట్టాడు, నార్మల్ డెలివరీ అయింది, మీ కుర్చీపట్టుకు నిలబడ్డాడిప్పుడు గదిలో, ఆడుకో అంటే వింటేనా?

సరే పోనీ సెరిమొనీస్ తప్పించాడు, వీడిని చదివించాలి తప్పదు అని, గొణుక్కున్నాడు కౌటిల్యుడు.

విదేశీద్రవ్యం మార్చి, రెండో అంతస్తు లేవదీశాడు, అవ్యవధిలో కూతురుపుట్టింది, మళ్లా సుమిత్రను విసుక్కున్నాడు

దీనిని చదివించాలి పెళ్లి చేయలి, కట్నమూ ఇచ్చుకోవాలి అల్లుణ్ని పైకితేవాలి, చాలాకర్తవ్యం నానెత్తిన రుద్దావే సుమిత్రా ఆపేయలేవూ? అన్నాడు దిగులుగా

మీరు బర్త్ కంట్రోల్ ఆపరేషన్ చేయించుకోండి మా హాస్పి

టల్‌కి విదేశంనుంచి స్పెషలిస్టువచ్చాడు విజిటింగ్ ప్రొఫెసర్‌గా, అన్నది నవ్వుతూ.

దానికి సిద్ధమై టైమ్‌ఫిక్స్ చేస్తుండగా యీమాటు దుబాయ్‌లో సలహాదారుగా రమ్మని ఆహ్వానం వచ్చింది,

దుబాయ్ దేశీయులకు మంచిసలహాలిచ్చి ఇకానమీనేర్పి వచ్చేప్పటికి యింట్లో గునగునా పరుగెత్తుతూ నవ్వులు ఒలకబోస్తూ రెండో కూతురొచ్చి కాళ్లకుచుట్టేసుకున్నది, తలెత్తి తెలిసినదానల్లే గుర్తు పట్టినట్టు నవ్వింది.

ఈసుమిత్రకు పొదుపే తెలియదు, అర్థిక సూత్రాలూరావు. ఖర్చులు పెరగనిస్తుంది యెంతసేపూ సంఘభీతీ, దైవభీతీ, పాపభీతీ అంటూతనిష్ట మెచ్చినట్టు౹ టుంది అనుకుని, ధైర్యం చేసి, మరోసంతు యింట్లోచేరి ఛాలెంజ్ చేయకముందు బర్త్ కంట్రోల్ ఆపరేషన్ చేయించు కున్నాడు కౌటిల్యుడు. అదేం పేరో వేసెక్టమీట డబ్బువదిలే వదిలిందిగానీ, యింక సంతానం కలగదని హామీ పొందాడు.

## 5

ఇపుడు కౌటిల్యుని కొడుకు చంద్రచూడ్ హైస్కూల్లో ఉన్నాడు, సహధ్యాయులూ స్నేహితులూ !

చంద్రగుప్తా ఇవాళ బాడ్మింటన్‌కి ఉండాలి, బాగాఆడతావునీవు, ఎన్సీసీలో యెలాచేరావు చెప్పు వయస్సు చాలాదే? మమ్మల్నిగూడా చేరుద్దూ మీనాన్నను శిఫార్సు చేయమను అంటారు.

నా పేరు చంద్రచూడ్, గుప్తా అనెందుకు పిలుస్తారుమీరు? అంటాడు చంద్రచూడ్.

మరి మీనాన్నగారు, నీగార్డియన్ కౌటిల్యా, నువ్వుతప్పు తావేమోనని ఒక్క యాడాది చదువువ్యర్థమౌతుందని ట్యూషన్ పెట్టాడు. అదే కోచింగ్ సెంటర్‌కి పంపితే నెలకు రెండువందలు పే చేయాలి, కౌటిల్యగారు యేమిలాభాలు చూపిస్తారోగాని నీకు ట్యూషన్ ఫీ, మేమేమీ తీసుకోవటం లేదంటున్నారు ట్యూటర్లు మరి వారికి ఆర్థికయిబ్బందులు లేవు, మీనాన్నే దైవం వారికి, అని నవ్వుతూవదలకుండా లాక్కెళ్తూ ప్లాట్లుచౌకగా యిప్పించారేమో కౌటిల్యగారు, అని వీపుచరిచారు.

ఇంటి దగ్గర కౌటిల్యుడు సుమిత్రను హెచ్చరిస్తాడు, అన్నిటికీ ఛార్జ్ చేయకు సుమిత్రా! కుడీయెడమా, పాటించాలి చూస్తే నాదగ్గరగూడా ఫీజు, గుంజేట్టున్నావు, అంటున్న కౌటిల్యునిమీద సుమిత్ర విరుచుకు పడింది.

యేవిధమైన పెరిమెునీ లేకుండా డబ్బు మిగుల్చుకుని ఖర్చులు యెగవేసి నీడెలివరీలు నునేకండక్ట్ చేసుకోమని, విదేశాలకు సలహాదారుగా ఉడాయిస్తూ నన్ను నాఖర్మకు వదిలేశారు అక్కడితో ఆగక మీవారందరికీ ఉచితవైద్యం, సీట్లిప్పించటం సంబంధాలు చూసి చౌకగా సెరిమొనీస్ చేయటం చేయించటానికి నావరపతికావాలి, నేనక్కర్లా? నేనుమనిషినికాదు నాకు మనసులేదు, ఉన్నా దానికి నొప్పికలగదు, వక్కాకూ, ఊరగాయా, నూలుచీరా, అవీఫీజు, నేను పరాయివారిపద్ద గూడా

ఫీజులాగరాదా? నాసాటివారు వేలల్లో కళ్లజూస్తున్నారుప్రతినెలా మీ అర్ధశాస్త్రం మీరూ, అని యెదుటినించి వెళ్లిపోయింది.

## 6

సుమిత్రకి కౌటిల్యుడు సరిగా అర్థమయ్యేనాటికి ఆడపిల్లలకి చదువులైపోయి, విదేశాలకు వెళ్లాలని వుబలాటపడుతున్నారు. కౌటిల్యుడు వారిని ప్రోత్సహిస్తున్నాడు. వచ్చినసంబంధాలు తిప్పేస్తున్నాడు. నిలేస్తే యిచ్చిన సంజాయిషీ బాగాలేదు.

ఆ పెళ్లికొడుక్కి పెద్దపెద్ద ఆశయాలు లేవు, అన్నాడొకసూటర్ని.

వాళ్లకి యీామేడకావాలిట. పిల్లపేర పెట్టమంటున్నారు పెడతావా? అని చమత్కరించాడు.

మరొక సంబంధాన్ని, వాళ్లువిదేశాలు చూడాలని, శానాళ్లనించీ ఆశలు పెంచుకున్నారట. ఆరులక్షలిస్తే, నీ కూతుర్ని పెళ్లిచేసుకుని, దాన్నివెంటేసుకుని దేశాలుచూసి వస్తారుట, తెలిసిన వాళ్లుంటే వీరువస్తారని యెదుర్కోల యివ్వమని ఫోన్ చేయాలిట, లేదా ఫాక్, మెసేజ్‌పంపినా సరేట. ఈమేడ తనఖాపెట్టి ఆరులక్షలూ తేనా? వడ్డీ పెరుగుతుంది. నువ్వు తీరుస్తావా? వాళ్ళని స్వేచ్ఛగా వుండనియలేవూ? అడ్డుపడతావేం, స్కాలర్ షిప్‌మీద వెళ్తారంటే గొప్పగాలేదూ? తోకెంబడి సారాయణా అని మొగుడుండాలా? వాడిమేనానవాడు వెళ్ళలేదూ? నీకూతురు సాయమెందుకు? మగబిడ్డగదూ? నన్ను నువ్వు విదేశాలు పంపించావా? నీవెంట తీసికెళ్లావా?

సుమిత్ర కళ్లప్పగించింది. ఆడపిల్లల పెళ్లివిషయం లోనూ ఇకానమీయేనా? పిల్లసుఖం చూడడా కౌటిల్యుడు? అర్థ శాస్త్రమే అడ్డుపడుతున్నదా? అది అర్థశాస్త్రం కాదేమో? కుటిల నీతేమో!

## 7

చంద్రచూడ్ విమానాశ్రయంలో వున్నాడు. సహోద్యో యులూ, మిత్రులూ కరచాలనం చేస్తూ, డ్రింకులు తాగుతు న్నారు, ఒకరిద్దరు పూల గుచ్ఛా లిచ్చారు.

విమానాశ్రయం కిటకిట లాడుతున్నది.

విమానం వచ్చేవేళైంది,

చంద్రగుప్తా! నిన్ను కౌటిల్యుడు గద్దెయెక్కించాడు, బలే పట్టుదల, అప్పు అనే పేరే వినలేదాయన అలా వుండాలి ఆర్థిక శాస్త్రం చదివినవాడు. బాన్ వాయేజ్. సుఖంగా వెళ్ళి వుద్యో గంలో చేరు. మాకు విదేశీ విశేషాలు వ్రాయి. అని చేతు లూపుతూ సాగనంపారు.

— ० —